నేడు పవర్ కట్

కథలాపూర్, జనవరి 23: అంబారి పేట, తాండ్రాల, గంభీర్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ భూమేశ్వర్ తెలిపారు. మూడు సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేస్తున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్యాల, జనవరి 23 : మల్యాల సర్పంచ్, గ్రామకార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారంటూ మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి కలెక్టర్ యాస్మిన్‌బాషాకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన 19 పనుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, వాటిపై సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ నాయకులు ఆనంద రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వంశీధర్ ఉన్నారు.

గ్రామ సభలు

కోరుట్ల రూరల్, జనవరి 23: మాదాపూర్, జోగన్‌పల్లి, చిన్నమెట్‌పల్లి, తిమ్మాయపల్లి, మోహన్‌రావుపేట్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీడీవో ఎక్కలదేవి శ్రీనివాస్, ఎంపీవో నీరజ, ఎంపీఎం శంకర్ పాల్గొన్నారు.

అంబులెన్సులో పురుడు పోసిన 108 సిబ్బంది

పురుడు పోసిన 108 సిబ్బంది

వెల్గటూర్, జనవరి 23 : ఎండపల్లి మండలం కొత్తపేటకు చెందిన దైస శైలజకు పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్పందించిన సిబ్బంది కొత్తపేటకు చేరుకుని జగిత్యాల దవాఖానకు తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లో పురుడు పోశారు. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, శైలజ కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, MANGALARAPU MADHURI, W/O. KARUNAKAR MANGALARAPU H.No. 8-1-96, Gandhinagar, Sircilla Town, Rajanna Sircilla Dist, TS, my Name changed as ADEPU MADHURI W/O KARUNAKAR MANGALARAPU. NTK-317638

CHANGE OF NAME

★I, AMEENA SULTHANA, D/o. Mohammed Sirajuddin, R/o. 3-6-580/A, Subash Nagar, Karimnagar, T.S. Changed My Name as AMENA SULTANA, W/o. Mohammed Hameed Pasha. NT-319343

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

జిల్లాలో త్వరలో భరోసా కేంద్రం

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్
- పోలీసు అధికారులతో కలిసి భవనం పరిశీలన

భరోసా కేంద్రానికి కేటాయించిన భవన పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 23 : జిల్లాలో త్వరలోనే భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రానికి కేటాయించిన భవనాన్ని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పోలీసు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వేధింపులు, నిరాదరణకు గురైన మహిళలు, బాలికలకు వైద్య, న్యాయ, మానసిక పరమైన సహాయాన్ని ఒకే చోట అందించేందుకు వుమెన్ సేఫ్టీ ఆధ్వర్యంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. బాధిత మహిళలకు భరోసా కేంద్రం బాసటగా నిలుస్తుందన్నారు. భరోసా కేంద్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాలగురించి పోలీసు అధికారులతో చర్చించారు. ఇక్కడ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎస్పీ వెంకటస్వామి, సీసీఎస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, ఎస్ఐ రహీం పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పూజలు

ధర్మపురి, జనవరి23: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగళవారం ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీమోహన్ పూజలు నిర్వహించారు. అర్చకులు, సిబ్బంది దేవస్థాన సంప్రదాయం ప్రకారం..మేళతాళాల మధ్య ఆమెకు ఘన స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఆశీర్వచన మంటపంలో ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం,శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు. దేవస్థాన వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీని సన్మానిస్తున్న ఈవో శ్రీనివాస్

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సుంకె రవిశంకర్

మాజీ ఎమ్మెల్యే సుంకె పరామర్శ

మల్యాల, జనవరి 23 : బీఆర్ఎస్ నాయకుడు అల్లూరి రాజేశ్వర్ తండ్రి నరసింహారెడ్డి మృతిచెందగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మల్యాలకు చేరుకుని వేర్వేరుగా మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ మల్యాల సహకార సంఘం చైర్మన్ రాంలింగారెడ్డి, జనగాం శ్రీనివాస్ తదితరులున్నారు.

కొనసాగుతున్న వేద పారాయణం..

ధర్మపురి,జనవరి 23: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వేద పారాయణం మంగళవారం కొనసాగింది. 21 మంది వేద పండితులు హోమాలను నిర్వహించారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనోవేషన్ కమిటీ సభ్యుడు రామన్న, దేవస్థాన పండితులు రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకుడు రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

నేడు హాజరు కానున్న దేవాదాయ శాఖ మంత్రి సురేఖ..

ఈ నెల 18 నుంచి నిర్వహిస్తున్న వేదపారాయణాలు, హోమం విజయవంతంగా కొనసాగగా..బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమంతో ముగియనున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొననున్నట్లు వెల్లడించారు.

ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

కోరుట్ల, జనవరి 23: పట్టణంలోని రాంనగర్ అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా టేకుల నరేశ్, ఉపాధ్యక్షుడిగా నరేశ్, ప్రధాన కార్యదర్శిగా విజయ్, సహాయ కార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా శేఖర్ ప్రమాణం స్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇక్కడ వెంకటేశ్వర భజన మండలి సభ్యులు ప్రసాద్, నరేశ్, ఆనంద్, కుమారస్వామి, రవి కుమార్ తదితరులున్నారు.

మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

మారుతీనగర్, జనవరి 23: మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గంతో పాటు వాసవీమాత ఆలయ కార్యవర్గాన్ని ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యవర్గిగా ఏలిమి రవికుమార్, కోశాధికారిగా వల్లకొండ లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శిగా కొత్త నవీన్, అలాగే వాసవీమాత దేవాలయం నూతన అధ్యక్షుడిగా చాడ సురేశ్, కార్యదర్శిగా చిట్టిమిల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా ఎలగందుల సంతోష్‌ను నియమించారు. వీరి ఎన్నికపై పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

కథలాపూర్, జనవరి 23: మండలకేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని మంగళవారం ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎస్ఐ పబ్బ కిరణ్‌కుమార్, ఫొటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రవీన్, మండలాధ్యక్షుడు గోవర్ధన్, నాయకులు కంటె సత్యనారాయణ, వర్ధినేని నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, గుండారపు గంగాధర్, లింబాద్రి పాల్గొన్నారు.

క్యాట్‌లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్, జనవరి 23 : జగిత్యాల పట్టణంలో డిసెంబర్ 10న నిర్వహించిన నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ సెకండ్ లెవెల్ ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని కృష్ణానగర్ శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ సచిన్ పేర్కొన్నారు. సోమవారం విడుదలైన క్యాట్ సెకండ్ లెవెల్ ఫలితాల్లో 36 మంది విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు తెలిపారు. వీరిలో ఐదుగురు నగదు బహుమతులను పొందినట్లు పేర్కొన్నారు. మంగళవారం మెడల్స్ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

కిక్ బాక్సింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల, జనవరి 23 : జ్యోతి హైస్కూల్ విద్యార్థులు సహస్ర, ఆర్ఫా ఫిర్దోస్, విష్ణువర్ధిని ఈ నెల 20, 21 న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్నారు. ఇందులో సహస్ర రజత పతకం, విష్ణువర్ధిని, ఆర్ఫ ఫిర్దోస్ కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికారావు, అజిత, రజిత, కరాటే మాస్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా సౌభాగ్య కాత్యాయనీ వ్రతం

మారుతీనగర్, జనవరి 23: పట్టణ శివారులోని పెద్దమ్మ ఆలయంలో వేద పండితుడు మదన్‌శర్మ ఆధ్వర్యంలో కాత్యాయనీ దేవి వ్రతాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక వ్రతాలు, కుంకుమ పూజలు చేశారు. ఉత్సవమూర్తులతో మహిళలు, ఆలయ ప్రదక్షణ చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

చిరుత పులి సంచారమంతా వట్టిదే

తప్పుడు ప్రచారమంటున్న అటవీ అధికారులు

మెట్‌పల్లి రూరల్, జనవరి 23: సత్తక్కపల్లి శివారు అటవీ ప్రాంతంలో పదిహేను రోజుల క్రితం చిరుతపులి సంచరిస్తున్నట్లు పాదముద్రల ద్వారా అటవీశాఖ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి అమ్మక్కపేట రైల్వే గేట్ వద్ద చిరుతపులి రోడ్డు దాటుతున్నట్లు ఓ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు, వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై మెట్‌పల్లి ఎఫ్ఆర్వో షౌకత్ అలీని సంప్రదించగా, ఎవరో ఆకతాయిలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పదిహేను రోజుల క్రితం సత్తక్కపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో పాదముద్రల ఆధారంగా చిరుత సంచరిస్తున్నట్లు అనుమానించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వారం క్రితం అమ్మక్కపేట అటవీ ప్రాంతంలో చిరుత కనిపించిందని కొందరు తెలిపారని పేర్కొన్నారు. కానీ తాము అమర్చిన సీసీ కెమెరాల్లో చిరుతపులి ఎక్కడా కనిపించలేదని తెలిపారు. అయితే చిరుత సంచారం ఒకే ప్రాంతంలో రెండు మూడు రోజుల కంటే ఎక్కువ ఉండదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమల్లో వైరల్ అవుతున్న ఫొటో తప్పుడు ప్రచారమేనని, ప్రజలు భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్
- న్యాయవాదుల క్రీడా పోటీలు ప్రారంభం

మెట్‌పల్లి, జనవరి 23: క్రీడలు శరీర ధృడత్వం, స్నేహ సంబంధాలతో పాటు మానసికోల్లాసం కలిగిస్తాయని మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో న్యాయవాదుల క్రికెట్ కోర్టు ఆవరణలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను మెజిస్ట్రేట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు తమ వృత్తిని కొసాగిస్తూ క్రీడల్లో ఆసక్తి చూపాలని సూచించారు. క్రికెట్ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడి జట్టు, మెజిస్ట్రేట్ జట్టు నిలిచింది. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పీపీ మాధవి, ఒజ్జెల శ్రీనివాస్, తెడ్డు ఆనంద్ పాల్గొన్నారు.

ఇద్దరి అదృశ్యం

మల్యాల, జనవరి 22 : మల్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు అదృష్యమైనట్లు మల్యాల ఎస్ఐ అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా హజీపూర్ మండలం రాపల్లికి చెందిన పుల్ల విజయ్ (14) తక్కళ్లపల్లిలో తాతయ్య వద్ద ఉండేవాడు. మంగళవారం నుంచి కనిపించకుండా పోయాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన చక్కినారపు వెంకటయ్య(45) కొండగట్టు అంజన్న దర్శనానికి వచ్చి మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదు. వారి ఆచూకీ కోసం వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మల్యాల సీఐ సెల్ నంబర్ 8712656818, ఎస్ఐ సెల్ నంబర్ 8712656830కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పుల్ల విజయ్ , చక్కినారపు వెంకటయ్య

రోడ్ సేఫ్టీపై అవగాహన

మెట్‌పల్లి/పెగడపల్లి/కథలాపూర్, జనవరి 23: మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కథలాపూర్ జూనియర్ కళాశాలలో మంగళవారం రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు సతీశ్, కిరణ్‌కుమార్ రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను వివరించారు. ప్రోగ్రాం అధికారి సీహెచ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవి, మనోజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు డైరీని అందజేస్తున్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

రిటైర్డ్ ఉద్యోగుల సమావేశానికి రావాలని ఆహ్వానం

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 23 : ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి నూతన సంవత్సర డైరీని అందజేశారు. అదేవిధంగా ఈ నెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన జిల్లా అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి సత్తన్న, ట్రెజరర్ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాకర్, నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మెడికల్ అసిస్టెంట్ డైరెక్టర్

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను జగిత్యాల మెడికల్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ అతీక్ ఉల్లా హుస్సేన్, ననీలాదేవి పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

సారంగాపూర్, జనవరి23: రేచపల్లికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు సంగీత్ కుమారుడి నామకరణ మహోత్సవంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పాల్గొని చిన్నారిని ఆశ్వీదించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ కార్యకర్తలు తిరుపతి, వెంకటేశ్ తండ్రి గంగాధరి దుబ్బయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. లచ్చనాయక్ తండాలో బీఆర్ఎస్ కార్యకర్త ప్రేమ్‌సాగర్ మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, పార్టీ మండలాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సర్పంచులు జయ-లక్ష్మారెడ్డి, శ్రీలత-శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సుధాకర్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు మదన్‌కుమార్, జాగృతి మండలాధ్యక్షుడు మహేశ్, గ్రామాధ్యక్షులు రమేశ్, జగన్, రమేశ్, రాజన్న, మహేశ్, శేఖర్ ఉన్నారు.

పనుల పరిశీలన

రాయికల్, జనవరి 23 : మండలంలోని వీరాపూర్, రామోజీపేట్ గ్రామాల మధ్య గల రోడ్డు మరమ్మతుల పనులు ప్రారంభం కావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. రామజీపేటలోని గంగపుత్ర వాడలో ఎమ్మెల్సీ పర్యటించి గంగపుత్ర సంఘ భవనానికి నీటి వసతి కల్పించాలని అధికారులకు సూచించారు.

రక్తదానం

కొడిమ్యాల, జవవరి 23 : మండల కేంద్రానికి చెందిన ఏలేటి మహేశ్‌రెడ్డికి రక్తం అవసరముండగా మంగళవారం మండల కేంద్రానినికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు కల్లెపల్లి సురేశ్ కరీంనగర్‌లోని దవాఖానకు వెళ్లి రక్తదానం చేశారు. సురేశ్‌ను పలువురు అభినందించారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, జనవరి 23 : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయానికి గ్రామానికి చెందిన ఏనుగు రవీందర్‌రెడ్డి - మాధురి దంపతులు మంగళవారం రూ. లక్షా 116 విరాళాన్ని అందజేశారు. పూజారి నాగరాజు రమేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులున్నారు.

వ్యాసరచన పోటీలు

రాయికల్, జనవరి 23: రాయికల్ బాలికల ఉన్నత పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాఘవులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

వెల్గటూర్, జనవరి 23 : గొడిసేలపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప- స్వామి, క్ల బ్ అధ్యక్షుడు తిరుపతి, సభ్యులు, ఎం పీటీసీ కవిత, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి హఫీజ్ తదితరులు ఉన్నారు.

అశ్వరావుపేటకు తరలిన రైతులు

సారంగాపూర్, జనవరి 23: భద్రాద్రి కొత్తగూడెంలోని అశ్వరావు పేట ఆయిల్ పామ్ సాగు పరిశీలనకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మండంలోని ప్రజాప్రతినిధులు, రైతులు తరలివెళ్లారు. ఇక్కడ కోనాపూర్ విండో చైర్మన్ మల్లారెడ్డి, వడ్డెరకాలనీ సర్పం చ్ వెంకటేశ్, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వెల్గటూర్, జనవరి 23: స్తంభంపల్లి (కోటిలింగాల) బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాజేశం, సీహెచ్‌వో జగన్నాథం, డా. స్వప్న, డా. శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

బైపాస్ నిర్మాణాన్ని రద్దు చేయాలి

రిలే నిరాహార దీక్షలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న భూ నిర్వాసితులు

మెట్‌పల్లి రూరల్, జనవరి 23: జాతీయ రహదారి 63వ నంబర్ విస్తరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి మంచిర్యాల జిల్లా కేంద్రం వరకు నిర్మించనున్న నాలుగు వరుసల బైపాస్ రహదారిని రద్దు చేయాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మేడిపల్లిలో జాతీయ రహదారి పక్కన వెల్లుల్ల, మేడిపల్లి గ్రామ భూ నిర్వాసితులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. అలాగే మోకాళ్లపై కూర్చొని తమ నిరసన వ్యక్తం చేశారు. బైపాస్ రహదారి నిర్మాణంతో తమ విలువైన సాగు భూములను కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. బైపాస్ రహదారిని రద్దు చేయాలని కోరుతూ కొన్ని నెలలుగా అధికారులకు వినతిపత్రాలు సమర్పించామని, రహదారి నిర్మాణాన్ని తాము వ్యతిరేకిస్తున్నా అధికారులు సర్వే చేపడుతుండడం సబబు కాదని పేర్కొన్నారు. బైపాస్ రహదారిని రద్దు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు శంకర్, బ్రహ్మయ్య, శ్రీనివాస్, నర్సయ్య, మురళీధర్‌రెడ్డి, పెద్దగంగారెడ్డి, బీ రాజేశ్, నారాయణ పాల్గొన్నారు.

పూజల్లో ఎమ్మెల్యే సంజయ్, విద్యాసాగర్‌రావు-సరోజ దంపతులు

ఘనంగా సీతారాముల కల్యాణం

ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే దంపతుల పూజలు

మెట్‌పల్లి రూరల్, జనవరి 23: బండలింగాపూర్ శివారు గండిహనుమాన్ ఆలయ ఆవరణలో మంగళవారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణలోని రాముడి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజ దంపతుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవాన్ని జరిపారు. పండితుల వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల రామనామస్మరణ మధ్య కల్యాణోత్సవాన్ని జరిపారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

సాయి ఆలయంలో మహా కుంభాభిషేకం

పూజలు చేసిన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు దంపతులు

రాయికల్, జనవరి 23 : సాయప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చెన్నమనేని నివేదిత కృష్ణారావు ఆధ్వర్యంలో పండితులు శివశంకరశర్మ, చికిలి బ్రహ్మశ్రీ అగస్త్య శాస్త్రి, బ్రహ్మశ్రీ వశిష్ట నారాయణ శాస్త్రి పూజలు నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి హిమవంతరావు పాల్గొన్నారు.

ధర్మపురి సీఐగా రాంనర్సింహారెడ్డి

రాంనర్సింహారెడ్డి

ధర్మపురి,జనవరి23: ధర్మపురి సీఐగా రాంనర్సింహారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భూపాలపల్లి నుంచి ధర్మపురికి బదిలీపై వచ్చిన రాంనర్సింహారెడ్డికి ధర్మపురి ఎస్ఐ దత్తాద్రి, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

కేఆర్ క్రికెట్ టోర్నీ విజేత హార్డ్ హిట్టర్స్

గొల్లపల్లి, జనవరి 23: శ్రీరాముపల్లిలో నిర్వహించిన కేఆర్ఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీలో హార్డ్ హిట్టర్స్